


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

జీతం రాక ప్రభుత్వ ఉద్యోగి లోన్ యాప్ బారినపడి, ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం విచారకరం. రాష్ట్ర దుస్థితికి ఇది దర్పణం. లక్షలకోట్ల అప్పులు, పన్నుల బాదుడు. సొమ్మంతా ఏమి పోతుంది. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పగలదా?

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# 'సైకో'ల అరాచకాలకు అంతమెప్పుడు?

- సైకో పాలన అనేది చంద్రబాబు విమర్శ కాదు
- చంద్రబాబు చెప్పున్నది వాస్తవ పరిస్థితే
- వేదిక, వాహనం, ఫ్లెక్సీలు, స్తూపాలు, ట్రాక్టర్లు, ఇక్కు బోర్డు, అన్నింటిపైనా సైకోల ప్రతాపం
- యువగళంలో పరాకాష్టకు చేరుకున్న 'సైకో' చేష్టలు



మనిషి లోలా వస్తువు మీద ద్వేషం కోపంగా మారుతుంది. ఆ కోపం పగగా మారి ప్రతీకారానికి దారితీస్తుంది. ఆ క్రమంలో నే హత్యాకాండ చోటుచేసుకుంటుంది. ఇప్పటి వరకు ఈ విధమైన ఫ్యాక్షన్ మనస్తత్వాన్ని మాత్రమే చూశాం. దీనివల్ల పొందే ఆనందం వారి విపరీత మనస్తత్వానికి దర్పణం. అదే శాడిజంగా మారుతుంది. మనుషులను మూగజీవాలను హింసిస్తూ పైశాచిక ఆనందం పొందే పాత్రలు సినిమాలలో చర్చనీయాంశమయ్యాయి. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో సీఎం దరువులు, చర్యలను సైతం ఇట్టిని విధంగా విపరీత ధోరణులతో విశ్వాసానందం పొందే సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ విధమైన సైకోలు చేసే అరాచకాలు రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒకచోట కనిపిస్తూనే ఉన్నాయి. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పదేపదే ప్రజలకు ఇస్తున్న పిలుపు కేవలం రాజకీయ విమర్శ కాదన్న విషయం ప్రస్తుత సంఘటనలను పరిశీలిస్తుంటే అర్థం అవుతోంది. సైకోలు మాత్రమే చేసే విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే తపన తోనే చంద్రబాబు పదేపదే ఆ విధంగా ప్రజలకు పిలుపునిస్తున్నారు.

సైకో మనస్తత్వం ఉన్న వారు చేసే పనులలో ఏమాత్రం ప్రయోజనం వుండదు. అది ఒక విధమైన ఉన్మాదం. ముఖ్యమంత్రిగా చంద్రబాబు సమావేశాలు నిర్వహించారని ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను కూల్చడంతో ఈ సైకో చేష్టలకు శ్రీకారం చుట్టినట్టయింది. అప్పట్లో దానిని సైకో చర్యలకు సంకేతంగా ఎవరూ ఊహించుకోలేక పోయారు. అంతకుముందే వివేకా హత్య సందర్భంగా టీవీ మీడియా ఛానళ్లలో రాసిన రాతలను వేటికీ సమర్థించుకునే రీతిలో అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్నారు. దేశంలోనే అత్యున్నత స్థాయి విచారణ సంస్థ చెబితేనా నిర్ధ తీర్పు న్యాయస్థానం ముందుంచిన తర్వాత సైతం టీవీ మీడియా రాతలను పదేపదే పునరుద్ఘాటించటం వారి సైకో మనస్తత్వాన్ని బహిర్గత పరుస్తోంది. అప్పటి నుంచి మొదలైన ఉన్మాదం క్షేత్రస్థాయి వరకు వివిధ రూపాలలో వ్యాపించి సైకో



# పాదయాత్రలో పోటెత్తిన జనసందోహం

- అధికార పార్టీలో గుబులు రేపుతున్న లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్
- యువత బ్రహ్మరథం
- ఉద్యోగాలు కల్పనే రిటర్న్ గిఫ్ట్ అంటున్న లోకేష్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్రకు జనసందోహం పోటెత్తుతోంది. తిరుపతిలో శనివారం జన ప్రవాహంలా సాగింది. యువగళం పాదయాత్రలో యువకులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొంటున్నారు. అన్నివర్గాల ప్రజలు తమ సమస్యలను లోకేష్ తో విన్నవించుకుంటున్నారు. వారి సమస్యలన్నింటినీ ఏమాత్రం విసుగూ విరామం లేకుండా వింటూ,

# చంద్రబాబుకు అధికారం.. ప్రజలకు ఒక వరం



- 45 ఏళ్ల క్రిందట తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నిక
- ప్రపంచాధినేతలు మెచ్చిన విజనరీ
- తెలంగాణకు కల్పతరువైన సైబరాబాద్ సృష్టికర్త

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రజాప్రతినిధిగా ఎన్నికై నాలుగున్నర దశాబ్దాలు పూర్తయింది. 1978 వ సంవత్సరం ఫిబ్రవరి 25వ తేదీన చంద్రబాబు తొలిసారి ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు. ప్రజాప్రతినిధిగా ఎన్నిక కాకముందు నుంచే విద్యార్థి నాయకుడుగా ప్రస్థానం ప్రారంభించారు. విద్యార్థి విభాగం నాయకుడిగా రాజకీయ అరంగేట్రం చేసిన



ఏం బోర్డు పెట్టేది? భ్రష్టుపట్టిన సంక్షేమ బోర్డు, నాయకుల ఎక్కడ తీసేయ, మనమూ పెట్టుకుంటూ ఉండాలి

# సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తాం

- భవన నిర్మాణ కార్మికులకు లోకేష్ హామీ

- ఇసుక విధాన కారణంగా 60మంది కార్మికులు మృతి
- కార్మికులకు పెండింగ్ క్లెయిమ్ లన్నీ పరిష్కరిస్తాం
- అన్న క్యాంటీన్ లు తెరుస్తాం
- పని ప్రదేశంలో కామన్ వర్కింగ్ షెడ్ ల ఏర్పాటు
- తిరుపతిలో భవన నిర్మాణ కార్మికులతో లోకేష్ భేటీ



టీడీపీ అధికారంలోకి రాగానే భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. కార్మికులు పెండింగ్ క్లెయిమ్ ల కోసం ప్రభుత్వం చుట్టూ తిరగాల్సిన అవసరంలేకుండానే పరిష్కరిస్తామని

చైతన్యరథం

# సైకోల అరాచకాలకు అంతమెప్పుడు?

(మొదటిపేజీ తరువాయి)

మూకల అరాచకాలకు అంతే లేకుండా పోతున్నది. సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టారని ఆరోపణతో సొంత పార్టీకి చెందిన ఒక ఎంపిపైనే కేసు పెట్టడం, కస్టోడియల్ టార్చర్‌కు గురిచేయటం, తర్వాత ఎంతోమంది కార్యకర్తలు, మహిళలతో సహా కేసులు పెట్టడం, వంటి చర్యలు కోకొల్లలు. పంటలు, తోటలు, ఆక్వా చెరువుకు ధ్వంసం చేయటం మరోకోణం.

**పరాకాష్ఠ**

గత కొద్దిరోజులుగా జరుగుతున్న సంఘటనలు సైకో చర్యలకు పరాకాష్టగా పేర్కొనవచ్చు. దేశంలోనే సుదీర్ఘ రాజకీయ అనుభవం వుండి, విశ్వవ్యాప్త గుర్తింపు పొందిన అగ్రశ్రేణి నాయకుడైన చంద్రబాబు సైతం ఈ సైకో చర్యలకు అతీతులు కాలేదు.

చంద్రబాబు పయనించిన వాహనాన్ని మాట్లాడిన మైకును సీజ్' చేయటం, సభలకు తండోపతండాలుగా జనం రావటాన్ని జీర్ణించుకోలేక, రాజ్యాంగ ప్రసాదిత స్వేచ్ఛలను హరించేవిధంగా ఉత్తర్వులు తీసుకు రావడం, చంద్రబాబు ను నిలువరించేందుకు ఏకంగా పోలీసులే రోడ్డుపైన బైఠాయించటం, వాహనాలను రోడ్డుకు అడ్డుగా పెట్టడం, ప్రసంగించే సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం, జనరేటర్‌ను సైతం ఆపుచేయటం, ప్రతిఘటించిన కార్యకర్తలను చితకబాదటం వంటి చర్యలు దేనికి సంకేతం?

**అంతే లేదు**

అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఈ విధమైన సైకో చర్యలకు అంతేలేదు. అడుగడుగునా ఆటంకాలే. మాట్లాడిన మైకుతో పాటు నిలబడిన స్టూలు ను సైతం తీసుకెళ్లటం, మహిళలను తన వాహనంలో ఎక్కించుకున్న కారణంగా ఒక మైనారిటీ సోదరుని జీవనోపాధిగా వున్న ఆటోను సీజ్ చేయటం వంటివి సైకో చర్యలకు తార్కాణం గానే భావించవచ్చు. ప్రజలతో మాట్లాడేందుకు మైకు వినియోగించ కూడదని హుకుం జారీ చేయటం, ముందుగా అనుమతి ఇచ్చి తర్వాత ఆటంకాలు కల్పించటం, బహిరంగ సభలకు జాగా దొరక్కుండా వత్తిడి చేయటం వంటి సంఘటనలు దేనిని సూచిస్తున్నాయి?

**విధ్వంసమే లక్ష్యం**

మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మరెడ్డిని అక్కడి టిడిపి వర్గీయులు ట్రాక్టర్ పై ఊరేగిస్తూ ఘన స్వాగతం పలికారు. వెంటనే ఆ ట్రాక్టర్ ను దగ్ధం చేయటం సైకో చర్య కాక మరేమిటి? తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడికి తెగబడిన నాటి నుంచి సైకో మూకల అరాచకాలకు అంతే లేకుండా పోతున్నది. గన్నవరం లో పార్టీ కార్యాలయం పై పట్టపగలే దాడిచేసి విధ్వంసం సృష్టించటమే గాక, వాహనాలను దగ్ధం చేసి అరాచకం సృష్టించారు.

అమరావతి రైతుల విషయంలోనూ ఇదే ఉన్మాదం చూపారు. అమరావతి ఉద్యమం చేస్తున్న మహిళలపై సభ్యత మరచి దూషణలు చేయటం, విచక్షణా రహితంగా లాఠీ చార్జి చేయించటం, కాలితో పొట్టపై తన్నటం వంటి చర్యలు యావత్ ప్రజానీకం గమనించింది.

జనసేన పార్టీ ఆవిర్భావ సభకోసం ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు సభ నిర్వహించుకునేందుకు అవకాశం ఇచ్చారనే కారణంతో ఇప్పటం గ్రామంలో రహదారి విస్తరణ సాకుగా చూపుతూ ఇళ్ళు కూలగొట్టడం, ఈవిధమైన సంఘటనలు చెప్పుకుంటూ పోతే రాష్ట్ర వ్యాప్తంగా అంతే లేదు. ఈ విధమైన సైకో చర్యలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరముంది.

# చంద్రబాబుకు అధికారం.. ప్రజలకు ఒక వరం

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు, అంచెలంచెలుగా ఎదిగి ఎవరూ చెరపలేని రికార్డులు సృష్టించారు. ఒక దశలో ప్రధాని పదవికి అవకాశం వచ్చినప్పటికీ, తెలుగుజాతి అభ్యున్నతే ప్రథమ ప్రాధాన్యంగా ఎంచుకొని ఆ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించారు. దేశంలోనే సీనియర్ రాజకీయ వేత్త, ప్రపంచ దేశాధినేతల దృష్టిలో చంద్రబాబు ఒక విజనరీ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు వున్న సమయంలో కాలానికంటే ముందు పరిగెత్తి సైబరాబాద్ అనే అద్భుత నగరాన్ని సృష్టించారు. ఇప్పుడది తెలంగాణ రాష్ట్రం మొత్తానికి ప్రధాన ఆదాయవనరుగా మారింది. ఐటీ విప్లవాన్ని తెలుగు పల్లెల ముంగిటకు తీసుకువచ్చి రైతుబిడ్డలను అయిదంకెల వేతనం అందుకునే స్థాయికి తీసుకెళ్లటమే గాక, ఎంతోమంది పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దారు. అప్పట్లో చంద్రబాబు కృషి ఫలాలు నేడు విశ్వమంతా తెలుగు కీర్తి బావుటా ఎగురవేస్తున్నాయి. చంద్రబాబు అందరిలాంటి రాజకీయ నాయకుడు కాదు. భావితరాల గురించి ఆలోచించి వారి భవిష్యత్ కు బంగారుబాటలు వేసే నాయకుడు. దేశంలో ఏ ఇతర పార్టీ కి ఎదురుకానన్ని సవాళ్లు తెలుగుదేశం కు ఎదురయ్యాయి. చంద్రబాబు వాటిని సమర్థంగా ఎదుర్కొని తెలుగుదేశం పార్టీతో పాటు, తెలుగుజాతిని సైతం ఒక బలీయమైన శక్తిగా తీర్చిదిద్దారు. చంద్రబాబు అంటే తెలుగుదేశం పార్టీకి నాయకత్వం వహించే ఒక వ్యక్తి మాత్రమే కాదు. చంద్రబాబు తెలుగు ప్రజల ఆస్తి, వారి భవిష్యత్తు. అందరి సంక్షేమాన్ని కాంక్షించే తెలుగుజాతికి పెద్దదిక్కు చంద్రబాబు కు అధికారం రావటమంటే అది ప్రజానీకానికి ఒక వరం లాంటిది. ఆ వరం పొందేందుకు ప్రతి ఒక్కరూ దీక్షాబద్ధులై పనిచేయాల్సిన అవసరముంది. చంద్రబాబు అధికారంలో వుంటే తెలుగుజాతి భవిష్యత్ కు భరోసా వున్నట్లే.

# సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం ఉదయం తిరుపతిలోని అంకుర్ ఆసుపత్రివద్ద విడిది కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులతో లోకేష్ సమావేశం అయ్యారు. లోకేష్ వారితో మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ద్వారా సేకరించిన సెస్ నిధులు సైతం జగన్ ప్రభుత్వం దాదాపు వేయికోట్లు పక్కదారి పట్టించిందని చెప్పారు. వైసీపీ పాలనలో ఎక్కువ ఇబ్బందిపడింది భవన నిర్మాణ కార్మికులేనన్నారు. అద్భుతమైన ఇసుకవిధానం తీసుకోస్తానని చెప్పిన జగన్ 60మంది భవన నిర్మాణ కార్మికుల చావుకు కారకులయ్యారని చెప్పారు. ఎంతోమంది జీవితాలతో ఆడుకుంటూ జగన్ ఇసుక దందా చేస్తున్నారన్నారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా రోజుకు మూడుకోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారని ఆరోపించారు. సిమెంట్ ధరలు సైతం 60శాతం పెరిగాయని చెప్పారు. ప్రతి సిమెంట్ బస్తానుంచి జగన్ కు వాటా వెళ్తుందని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికుల ఇంట్లో ఆడపిల్లకి పెళ్లయితే ఒక్కొక్కరికి రూ.20వేలు చొప్పున బోర్డు అందించే కానుకను రద్దుచేశారన్నారు. అదేవిధంగా ప్రసవసమయంలో భార్య లేదా కూతుర్లకు ఒక్కొక్కరికి రెండు కాంపులకు రూ.20 వేల వంతున అందించే సాయం సైతం రద్దయిందని చెప్పారు. రూ.5 లక్షల ప్రమాద భీమా, ప్రమాదంలో గాయపడి వికలాంగులైన వారికి ఇచ్చే రూ. 5 లక్షల ఆర్థికసాయం రద్దుచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలలో గాయపడిన కార్మికులకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఇచ్చే రూ. 3వేలు, సహజ మరణం లేదా ప్రమాదం లో మరణించిన కార్మికుని అంత్యక్రియలకు రూ. 20వేల ఆర్థికసహాయం, రిజిస్టర్ కానీ కార్మికులు ప్రమాదం లో మరణిస్తే రూ.50 వేలు పరిహారం, టూల్ కిట్ ల కొనుగోలు నిమిత్తం ఇచ్చే రూ.2,500 లు నైపుణ్య శిక్షణ ఇప్పించేందుకు ఒక్కో కార్మికునికి 15 రోజులకు అందించే రూ.7వేలు, వైకల్యం పొందిన వారికి కృత్రిమ అవయవాలు అందించటం వంటివన్నీ రద్దు చేశారని ఆయన వివరించారు. రాష్ట్ర మంత్రులు అందరూ తనను విమర్శించటం మినహా పీకిందేమీ లేదన్నారు. మంత్రులకు ఏదైనా అంశంపై ఛాలెంజ్ చేస్తే పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. తాగుబోతుల్ని తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విధంగానే భవన నిర్మాణ కార్మికులను సైతం తాకట్టు పెట్టి అప్పు తెచ్చి వుంటాడని అనుమానం వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్నక్యాంటీన్‌లను తెరవటంతోపాటు, భవన నిర్మాణంలో వున్న ఇతర రంగాలకు కామన్ వర్కింగ్ షెడ్‌లు ఏర్పాటు చేస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

**తిరుపతికి ఇద్దరు ఎంఎల్ఏలు**

తిరుపతికి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒకరు కరుణాకర్ రెడ్డి, రెండో ఎమ్మెల్యే అభినయ్ రెడ్డి.అని లోకేష్ చెప్పారు. ఇళ్ల నిర్మాణాలకు, షాపింగ్ కాంప్లెక్స్ లకు అనుమతులు ఇవ్వాలంటే రూ.లక్షనుంచి రూ.5 లక్షలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ డబ్బంతా సాయంత్రానికి అభినయ్ రెడ్డికి చేరుతుందన్నారు. ఇళ్లలో బోరు వేయాలన్నా రూ.లక్షనుంచి రూ.2 లక్షలు ముట్టజెప్పాల్సిన పరిస్తితి వుందన్నారు. కేవలం అనుమతుల పేరిటే అభినయ్ రెడ్డి రూ.500 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి డ్రగ్స్, గంజాయిపై పోరాడుతున్నానని పైకి బిల్డప్ ఇస్తూ, ఆకస్మిక తనిఖీలంటూ రోడ్లపైకి వచ్చి హడావుడి చేస్తున్నారని విమర్శించారు. నగరంలో డ్రగ్స్, గంజాయి ఇంతగా పెరిగి యువత పెడదోవ పట్టడానికి కారణం ఈ ఎమ్మెల్యే కుమారుడా? కాదా? దీనిపై విచారణ చేస్తే కరుణాకరరెడ్డి కుమారుడే దోషి అని తేలుతుంది అని చెప్పారు. ఎంతోమంది తల్లిదండ్రులు తమ బిడ్డలను తిరుపతికి పంపిస్తే వారి భవిష్యత్తు ను అభినయ్ రెడ్డి నాశనం చేస్తున్నాడన్నారు. మంగళం, జీవకోన, కొర్లగుంటలో కొన్నేళ్లుగా పేద, మధ్య తరగతి ప్రజలు కష్టపడి పైసాపైసా కూడబెట్టుకుని కొనుక్కున్న భూములు, ఇంటి స్థలాలను కార్పొరేటర్లు, వైకాపా నాయకులు రాత్రికి రాత్రే కబ్జా చేస్తూ చుట్టూ గోడలు కట్టేస్తున్నారన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, ఆయన కొడుకు అభినయ్ రెడ్డి, వైకాపా కార్పొరేటర్లను ఎవరైనా ప్రశ్నిస్తే సాయంత్రానికి సచివాలయ సిబ్బంది అక్రమ నిర్మాణాలంటూ ఇళ్ల వద్దకు వెళ్లి నోటీసులు ఇస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని చెప్పారు.

# పాదయాత్రలో పోటెత్తిన జనసందోహం

(మొదటిపేజీ తరువాయి)

సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన మేరకు హామీలు ఇస్తూ, వారికి భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రధానంగా నిరుద్యోగులు లోకేష్ పాదయాత్రలో బ్రహ్మరథం పడుతున్నారు. వారందరికి ఉద్యోగాల కల్పన ద్వారానే జగన్ కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామన్న లోకేష్ ప్రకటన వారిలో మనోస్థైర్యాన్ని నింపింది. నిరుద్యోగులకు లోకేష్ ఒక ఆశాజ్యోతిలా కన్పిస్తున్నారు. అంతేగాక పాదయాత్రలో లోకేష్ విసిరిన సెల్ఫీ ఛాలెంజ్ అధికార పార్టీలో గుబులు రేపుతోంది. తెలుగుదేశం పార్టీ హయాంలో తాను మంత్రిగా వున్నప్పుడు తీసుకువచ్చిన పరిశ్రమలను చూపిస్తూ, దానిలోని ఉద్యోగులను పలకరిస్తూ వారితో సెల్ఫీలు దిగుతూ ముందుకు సాగుతున్నారు. ఆయా పరిశ్రమలను, ఉద్యోగులను చూపిస్తూ, వైసీపీ హయాంలో ఈవిధమైన పరిశ్రమ ఒక్కటైనా తీసుకువచ్చానని చెప్పి నాలా సెల్ఫీ దిగగలవా అంటూ జగన్ ను లోకేష్ ఛాలెంజ్ చేయటం అందర్నీ ఆకట్టుకుంటోంది. అంతేగాక మద్యం దుకాణాలను చూపిస్తూ దిగిన సెల్ఫీలో జగన్ రెడ్డి హయాంలో జె బ్రాండ్ మద్యం మినహా యువతకు ఉద్యోగాలు కల్పించే సంస్థ ఒక్కటైనా వచ్చిందా అంటూ ప్రశ్నిస్తున్నారు. వీటికి తోడు ప్రతిరోజూ పాదయాత్ర ప్రారంభానికి ముందు దాదాపు వెయిమందితో సెల్ఫీ దిగుతున్నారు. నేను జనం మధ్య వుంటూ వారితో సెల్ఫీలు దిగుతున్నాను, పరదాల మధ్య జనం చూడకుండా దొంగచాటుగా పోవటం లేదు అని లోకేష్ వ్యాఖ్యానించటం టిడిపి శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుంది. లోకేష్ విసురుతున్న సెల్ఫీ ఛాలెంజ్‌కు అధికార పార్టీ వద్ద సమాధానం లేకుండా పోయింది. పాదయాత్రలో ప్రతిరోజూ చిరువ్యాపారులు, చేతివృత్తుల వారు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, రైతులు, యువతీ యువకులతో సమావేశం జరుపుతూ వారి సమస్యలను వింటున్న తీరు, వారిలో ఆత్మవిశ్వాసం నింపుతోంది.

# తిరుపతిలో యువనేతకు బ్రహ్మరథం

**అడుగడుగునా నీరాజనాలు పలికిన జనం**
**యువగళంతో జనసంద్రమైన ఆధ్యాత్మిక నగరం**





అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 27వరోజు (శనివారం) తిరుపతిలో కార్యకర్తలు, అభిమానుల నీరాజనాల నడుమ ఉత్సాహంగా సాగింది. తిరుపతి వీధుల్లో జనం యువనేతకు ఎదురేగి అపూర్వస్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తిరుపతిలో అట్టహాసంగా



కొనసాగుతోంది. నగర ప్రజలు వేలాదిగా రోడ్లపైకి వచ్చి యువనేతకు హారతులతో స్వాగతం పలికి, సంఘీభావం తెలిపారు. యువతీయువకులు కేరింతలు కొడుతూ పాదయాత్రకు బ్రహ్మరథం పట్టారు. తిరుపతి నగరానికి చెందిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ గజమాలలతో యువనేతకు నీరాజనాలు పలికారు. మంగళ వాయిద్యాలు, తీన్మార్, షింకరి మేళంతో లయబద్ధమైన వాయిద్యాలు, ఉరకలెత్తే ఉత్సాహం నడుమ పాదయాత్ర సాగింది. 27వ రోజు యువగళం పాదయాత్ర అంకుర హాస్పటల్ సమీపంలోని విడిది కేంద్రం నుంచి సాయంత్రం 4.30గంటల ప్రాంతంలో ప్రారంభమైంది. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. నిరుద్యోగ జెఏసికి చెందిన యువకులు తాము ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను





లోకేష్ ఎదుట ప్రస్తావించారు. మార్గమధ్యంలో చిరు వ్యాపారుల వద్దకు వెళ్లిన లోకేష్ వారు పడుతున్న ఇబ్బందులు, టిడిపి ప్రభుత్వం వస్తే ఎం సహాయం ఆశిస్తున్నారో తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చిరువ్యాపారులకు అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వచ్చే ఆదాయంతో బతుకు భారంగా మారిందంటూ తిరుపతి నగర మహిళలు తమ ఇబ్బందులను లోకేష్ కు తెలియజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పి ముందుకు సాగారు.



కళాంజలి షాపింగ్ మాల్ సెంటర్ వద్ద భారీ గజమాలతో స్వాగతించారు. దారిపొడవునా యువనేతపై పూలవర్షం కురిపించారు. తిరుపతిలోని 4వ డివిజన్లోని ఎస్.ఎస్.ఎన్. ఆర్. కల్యాణమండపం వద్ద భారీ గజమాలతో స్వాగతం పలికారు. హెూటల్ ఉదయ్ సెంటర్ వద్ద 2వేల మంది యువనేతకు ఎదురేగి ఆహ్వానం పలికారు. బస్టాండ్ మొదలు గాంధీ సర్కిల్ వరకు రోడ్లవెంట జనం బారులు తీరి నీరాజనాలు పట్టారు. రైల్వే స్టేషన్ వద్ద మొదలు నేతాజీ రోడ్డు, బేరి వీధి వరకు రోడ్డుకిరువైపులా సుమారు 2వేలమంది పూలవర్షం కురిపించారు. బేరి వీధిలో 50మంది న్యాయవాదులు యువనేతకు సంఘీభావం తెలిపారు. బేరి వీధి వద్దనున్న పంచముఖ



ఆంజనేయస్వామి సర్కిల్ వద్ద వెయ్యిమంది స్థానికులు భారీ గజమాలలతో సత్కరించారు. ప్రకాశం రోడ్డు ఎన్టీఆర్



సర్కిల్ వద్ద కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ కేరింతలు కొడుతూ యువనేతను స్వాగతించారు. ప్రకాశం రోడ్డు, బాలాజీ కాలనీ సర్కిల్, శ్రీ వెంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల, క్రెస్ట్ సర్కిల్ వద్ద జనం లోకేష్ కు నీరాజనాలు పట్టారు. రాత్రి 9.30గంటల ప్రాంతంలో కూడా రోడ్లవెంట జనం లోకేష్ ను చూసేందుకు బారులు తీరడం కన్పించింది. ముఖ్యంగా దారిపొడవునా యువతీయువకులు పెద్దఎత్తున యువనేత పాదయాత్రను అనుసరించారు. పాదయాత్ర ప్రారంభించాక కనీవినీ ఎరుగని జనం తిరుపతిలో హాజరుకావడంతో తెలుగుదేశం శ్రేణులు ఆనందంతో పొంగిపోయాయి. రాత్రి 9.30 గంటల ప్రాంతంలో పాదయాత్ర పద్మావతి సర్కిల్ వద్ద చంద్రగిరి నియోజకవర్గంలో ప్రవేశించింది. చంద్రగిరి నియోజకవర్గ టిడిపి అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున గజమాలతో సత్కరించి తమ నియోజకవర్గంలోకి ఆహ్వానించారు.



చైతన్యరథం

# రాష్ట్రం.. రావణకాష్టం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాష్ట్రం రావణ కాష్టం లా రగులుతూనే ఉంది. జగన్ పాలనలో హింస రాజ్య విధానంగా మారింది.ప్రజల యోగక్షేమాలు చూడాల్సిన రాజ్యం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుంది. సొంత ఏజెండాతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారు. రాక్షస రాజకీయ భూతం జడలు విప్పి నాట్యం చేస్తుంది. ఏ రాచరికంలోనూ.ఏ నియంత పాలనలోనూ కనిపించని దౌర్జన్య కాండ రాష్ట్రంలో కొనసాగుతుంది. నియంతలు పాలించే చోటకూడా ఇంత కర్కశత్వం ఉండదేమో. రాష్ట్ర అభివృద్ధి మాట దేవుడెరుగు మరింత అధోగతి పాలు అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి దయనీయ పరిస్థితులు ఉన్నాయో పౌర సమాజం అర్ధం చేసుకోవాలి. పాలనలో అరాచక ధోరణలు చొరబడి ఎవ్వరికి రక్షణ లేకుండా పోయింది. ఐపిఎస్ అధికారులు సైతం పై నుంచి వస్తున్న ఆదేశాలను అమలు చెయ్యడంతో రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలుకు నోచుకోవడం లేదు. పోలీసుల వత్తాసుతో వైకాపా మూకలు.నాయకులు విచ్చలవిడి తనంతో వ్యవహరిస్తున్నారు.ఫ్యాక్షనిజం తలకెక్కించు కొన్న వ్యక్తి పరిపాలనలో ప్రజాస్వామ్యం. రాజ్యాంగం.మానవీయ విలువలు మంట కలిసిపోతు న్నాయి. అనపర్తి,గన్నవరం లలో పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత జుగుప్సాకరం.రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు.రూల్ ఆఫ్ లా లేదు అనడానికి ఇంత కన్నా ఏం నిదర్శనం కావాలి. ప్రజలు నమ్మి అధికారం ఇస్తే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ లో తాలిబన్ల రాజ్యం తెచ్చారు. రాష్ట్రం లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి అనడానికి రాష్ట్రంలో నిత్యం జరుగుతున్న సంఘటనలే నిదర్శనం. విషంలో పుట్టిన పురుగుకి విషమే ఆహారం అయినట్లు అరాచకులకు అధికారం ఇస్తే అరాచకంతోనే రాజ్యమేలు తున్నారు. తాము అధికారంలో వున్నాం ఏదైనా చెయ్య వచ్చు అనుకొంటున్నారు వైసీపీ నాయకులు. కానీ దుర్యోధనుడి అహంకారం కౌరవ వంశం నాశనానికి కారణమైంది.హిరణ్య కశిపుడి మూర?త్వం అతని పతనానికి కారణ మైందన్న వాస్తవాలు వైసీపీ నాయకులు గుర్తించాలి.

రాష్ట్రం లో పోలీసు వ్యవస్థను తమ రాజకీయ ప్రయోజనాలకోసం రాళ్లెత్తే కూలీలుగా మార్చారు. రాష్ట్రంలో కొందరు పోలీసు ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్నతీరు ఏపీ పోలీసు వ్యవస్థకే మాయని మచ్చగా మిగిలి పోనుంది.తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో పోలీసులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అడ్డుకొన్న విధానం చూసి ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించు కొన్నది.హింసకు తావు లేకుండా ప్రతిపక్ష నాయకుడి పర్యటన కొనసాగించేలా తోడ్పాటు అందించడం,రక్షణ కల్పించడం పోలీసులు భాధ్యత. కానీ జగన్ పాలనలో ప్రతిపక్ష నాయకుడిని అడ్డుకోవడం, వేధించడం, రౌడీయిజం చెయ్యడం వంటి వికృతాలు తారాస్థాయికి చేరాయి.ఇండియన్స్ పీనల్ కోడ్‌ని వైసిపి పీనల్ కోడ్ గా మార్చారు.గతంలో చాలా మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించారు. కానీ ఈ విధమైన కక్ష సాధింపులతో.పగ.ప్రతీకారంతో ఏ ప్రభుత్వం.ఏ ముఖ్యమంత్రి వ్యవహరించలేదు. అధికారంలో వున్నప్రభుత్వాలకు పోలీసులు కొంత అనుకూలంగా వ్యవహరించడం సహజమే. కానీ ఎన్నడూ ఈ విధంగా కొందరు ఐ పిఎస్ లు.కొందరు పోలీసులు జగన్ ప్రభుత్వానికి వీర విధేయత చూపిస్తూ, వీర గంధాలు పూస్తున్నారు. ఏ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను ఇంత నీఛాతి.నీచంగా వాడుకొన్న పరిస్తితి గతంలో లేదు.ఐపి ఎస్ అధికారులు సర్వీసులో చేరే ముందు రాజ్యాంగాన్ని.చట్టాలను గౌరవిస్తామని ప్రమాణం చెస్థారు.కానీ నేడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ, నిజాయితీతో రాజ్యాంగ నిబంధనలు.చట్టాలను పాటించాల్సిన అవసరాన్నిఐపి ఎస్ లు గుర్తించడం లేదు. ముఖ్యమంత్రి ఆదేశాన్ని సున్నితంగా తిరస్కరించి న అధికారుల శకం అంతరించి ,స్వామి కార్యంతో పాటు.స్వకార్యం నెరవేర్చుకొంటూ ప్రతిపక్షాలను వేధించడం,సభలను అడ్డుకొనే సంతతి నేడు ప్రజాస్వామ్య పునాదులను కదలబారుస్తుంది.బ్రిటీష్ పాలనలో లక్షలాది



నీరుకొండ ప్రసాద్

మందితో గాంధీజీ నడుస్తూ స్వాతంత్ర్య ఉద్యమం చేసినా ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం ఈ తరహా అరాచక జీఓ1 రద్దు అమలు చేయలేదు.ప్రజలకు. అసంబద్ధ చీకటి జీవో లను తెచ్చి ప్రతిపక్షాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారు. ప్రతిపక్షాలను అణచివేలా జీవోలు తెచ్చి ప్రజాస్వామ్యానికి తలకొరివి పెడుతున్నారు.అందుకే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి మరో ఉద్యమం చేపట్టాల్సిన అత్యవసరం ఏర్పడింది.

భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి ఫాసిష్టుల రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నారు. జగన్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక.చట్ట వ్యతిరేక.రాజ్యాంగ వ్యతిరేఖ.నిరంకుశ పాలనను ప్రశ్నించాల్సిన సమయుం ఆసన్న మైంది.నాలుగేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పై జరిగిన దాడులు ఒకసారి పరిశీలిస్తే పల్నాడు ప్రాంతంలోవైసిపి నాయకుల దాడుల్లో గాయపడిన తెలుగుదేశం కార్యకర్తలను పరామర్శించడానికి చంద్రబాబు బయలుదేరితే ఆయన బయటికి రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కట్టి నిర్భందించారు పోలీసులు.తర్వాత రాజధాని ప్రాంతం అమరావతిలోరైతుల దీక్షకు మద్దతు తెలిపెందుకు బయలుదేరిన చంద్రబాబు కాన్వాయి పై వైసిపి నాయకులు రాళ్లు.చెప్పులతో దాడి చేస్తే దాన్ని సమర్ధించే విధంగా ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కుఎవరికైనా ఉందంటూ అప్పటి పోలీసు అధికారి సమర్ధించుకున్నారు. తర్వాత అయ్యన్న పాత్రుడి కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరయ్యే%శీ%దుకు చంద్రబాబు విశాఖ వెళితే విశాఖ విమానాశ్రయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయనను అడ్డుకొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకూ పాల్పడుతున్నారని అడ్డుకొనేందుకు తిరుపతి వెళితే రేణిగుంట విమానాశ్రయం లో చంద్రబాబు ని అడ్డుకొని రోజంతా నిర్భందించారు. తర్వాత ఎమ్మెల్యే జోగిరమేష్ వందల మంది గుండాలతో చంద్రబాబు ఇంటి పై రాడ్డు లతో.కర్రలతో దాడికి దిగితే పోలీసులు అడ్డుకోలేదు.జోగి రమేష్ వందల మందితో చంద్రబాబుఇంటి పై దాడికి వెళితే చంద్రబాబును కలవడానికి వెళ్లాడని ప్రకటనలు ఇప్పించారు. తర్వాత డిజిపి ఆఫీసుకు కూతవేటు దూరంలోనే వున్న టీడీపీ రాష్ట్ర కార్యాలయం పై వందలాది మంది వైసిపి కార్యకర్తలు దాడి చేసి ఆఫీసు పగల గొడితే పోలీసులు పట్టించుకోక పోగా తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై దాడి జరిగిన విషయమే మాకు తెలియదని చేతులు దులుపుకొన్న చరిత్ర ఆంధ్రప్రదేశ్ పోలీసులది. తర్వాత సొంత నియోజక వర్గం కుప్పంలో చంద్రబాబు పర్యటన అడ్డు కుంటామని వైసిపి నాయకులు ముందే పిలుపు ఇచ్చి అడుగడునా అడ్డుకున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు.చంద్రబాబు అనపర్తి లో చంద్రబాబు పర్యటనకు పోలీసులే అనుమతి ఇచ్చి ముఖ్యమంత్రి ఆదేశాలతో రద్దు చేసారు.ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు రాష్ట్రంలో పర్యటించే హక్కులేదా? 14 ఏళ్ళు రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రిగా.15 ఏళ్ళు గా ప్రతిపక్ష నాయకుడిగా.28 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా.జాతీయ రాజకీయాల్లో క్రియా శీలంగా వ్యవహరించిన నాయకుడిగా.44 ఏళ్ళ రాజకీయ చరిత్ర.దేశ రాజకీయాల్లో సీనియర్ నాయకుడిగా.ఎన్ ఎస్ జి భద్రత వున్న చంద్రబాబు పట్ల ప్రభుత్వం.పోలీసులు వ్యవహరించాల్సిన తీరు ఇదేనా?నాలుగేళ్లుగా అధికారం పక్షం ఎంత అనైతికంగా.అప్రజాస్వామికంగా, క్రూరంగా ప్రజాస్వామ్యాన్నికాలరాసి అరాచకంగా వ్యవహరిస్తున్నాపోలీసులది ప్రేక్షక పాత్రే అని చెప్పాలి.జగన్ రెడ్డి ఎలా ఆడమంటే పోలీసు వ్యవస్థ అలా ఆడుతుంది.

చంద్రబాబుకు జామర్లతో భద్రత కల్పించాల్సిన పోలీసులు అందుకు భిన్నంగా వ్యవహరించారని, ఎన్ ఎస్ జి బృందం తమ కేంద్ర కార్యాలయానికి లేఖ రాసే పరిస్థితి వచ్చింది.చంద్రబాబుకి సరైన రక్షణ కల్పించడం లేదని ఎన్ ఎస్ జి ఆయన భద్రతా దళం కేంద్రానికి నివేదించడం అంటే చంద్రబాబు భద్రత పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందొ అర్ధం అవుతుంది. పోలీసులు రాజకీయ పార్టీలతో నిమిత్తం లేకుండా పనిచేయాలి. రాజ్యం వేరు-ప్రభుత్వం వేరు. రాజ్యం శాశ్వతంగా వుంటే ప్రభుత్వాలు వస్తూ పోతుంటాయి.పోలీసులు ప్రజల.ప్రతిపక్షాల హక్కులు,స్వేచ్ఛను కాపాడడానికి వున్నారని హైకోర్టు హెచ్చరించింది. ఈ నాలుగేళ్లలో ఎంత మంది పోలీస్ అధికారులు హైకోర్టు మెట్లెక్కి దిగారో చెప్పనక్కరలేదు.పలుమార్లు డీజీపీనే స్వయంగా హైకోర్టు ముందు హాజరు అయి వివరణ ఇచ్చుకోవాల్సిన దుస్థితి. పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్న తీరు పై హైకోర్టు.సుప్రీం కోర్టులు తూర్పార పట్టినా వారిలో మార్పు రాకపోవడం భాధాకరం. గతంలో ముఖ్యమంత్రులు ఏదైనా ఆదేశాలు ఇస్తే అవి ఆచరణీయం కాకపోతే ఇది సాధ్యంకాదు ఈ విధానం మార్చుకోవాలని సలహాలు ఇచ్చిన ఐ ఏ ఎస్ లను.ఐ పీ ఎస్ లను మనం చూసాం. కానీ నేడు ఆంధ్రప్రదేశ్ లో జీ హుజూర్ అనే ఐపీఎస్ లను చూస్తున్నారు ప్రజలు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమంత్రులు శాశ్వతం కాదు.డిజిపిలు శాశ్వతం కాదు. పోలీసులు ఇష్టా రాజ్యంగా ముఖ్యమంత్రి మెప్పుకోసం ఆదేశాలు ఇచ్చితప్పుడు పనిచేయించి తప్పుడు కేసులు పెట్టించి.ప్రతిపక్ష నాయకులను వేధించిన అధికారులు ప్రభుత్వాలు మారితే వాళ్ళ పరిస్థితి ఏమిటి?ప్రభుత్వం చెప్పినట్లు వ్యవహరించ లేక కొంత మంది పోలీసు అధికారులు ఎంతోమంది సఫర్ అవుతున్నారు. పోలీస్ వ్యవస్థ కున్న విలువలను పెంచాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి . జగన్ రెడ్డి విధానాలను గుడ్డిగా సమర్ధించి పోలీసులు చరిత్ర హీనులుగా మిగిలి పోకండి.

ఏ నియంత పాలనలో కూడా కనపడని పగ.ప్రతీకారం.దౌర్జన్యం. అడ్డుకోవడం జగన్ పాలనలో కొనసాగుతుంది. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్షాన్ని వేధించడం జగన్ ప్రభుత్వానికి ఒక వికృత క్రీడగా మారింది.నాలుగేళ్లుగా ఈ తరహా నిర్భంధ కాండసాగుతూనే వుంది. గతంలో పోలీసులు ఈ విధంగా వ్యవహరించిన దాఖలాలు ఉన్నాయా? రాష్ట్రంలో అధికారం పక్షం అనైతికంగా.అరాచకంగా చేస్తున్న విధ్వంసం సామాన్యమైనది కాదు. అధికార పార్టీ నాయకులు ఎంత వికృతంగా చెలరేగిపోతున్నా పోలీసులది ప్రేక్షక పాత్రే.ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ చర్యలు ప్రశ్నించడం ప్రతిపక్షం భాధ్యత అని పోలీసులు గుర్తించాలి.జనహితం కాక్షించే వారిపై వివేకం,విచక్షణ లేకుండా అక్రమ కేసులు బనాయించడం.పర్యటనలు అడ్డుకోవడం.విధ్వంసం చెయ్యడం, వేధించడం.వారి గొంతులు నొక్కడం ప్రజాస్వామ్యం కాదు.ఇప్పటి కైనా పోలీసు అధికారులు అధికార పార్టీ నాయకుల ఆదేశాలను గుడ్డిగా ఆచరించే విధానానికి స్వస్తి చెప్పండి.పోస్టుల కోసం నెలబారుగా వ్యవహరించి అత్యున్నత పోలీసు వ్యవస్థకు తలవంపులు తేవడం మానుకొండి.ముఖ్యమంత్రి మెప్పుకోసం ప్రజాస్వామ్యాన్నికాలరాయకండి. ప్రజలకు,ప్రతిపక్షాలకు రక్షణ కల్పించడంలో పోలీసులదే కీలక పాత్ర.ప్రభుత్వాల చేతిలో పోలీసు వ్యవస్థ కీలు బొమ్మయితే ప్రతిపక్షానికి, ప్రజలకు దిక్కెవ్వరు?

# రాష్ట్రంలో పెచ్చుమీరుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం

## గన్నవరం ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి : వర్లరామయ్య

రాష్ట్రంలో జగన్ రెడ్డి అధ్యక్షతన స్టేట్ స్పాన్సర్ టెర్రరిజం పెచ్చుమీరుతుంది. గన్నవరంలో వైసీపీ రౌడీ మూకలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేయడమే కాకుండా మా పార్టీ నేతలపైనే తిరిగి కేసులు పెట్టడం, అందుకు పోలీసులే సహకరించడం దుర్మార్గపు పరిపాలనకు అద్దం పడుతోందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన స్టేట్ స్పాన్సర్ టెర్రరిజాన్ని అడ్డుకుని తీరుతామన్న ఆయన గన్నవరం ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. శనివారం గన్నవరంలో పర్యటించిన ఆయన వైసీపీ మూకలు ధ్వంసం చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని, తగలబెట్టిన కార్లను పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో పోలీసు అధికారిపై రాయి విసిరారంటూ టీడీపీ నేతల్ని అన్యాయంగా కేసుల్లో ఇరికించి జైల్లో పెట్టడం ఎంతవరకు సమంజసం? వైకాపా నేతలు విసిరిన రాయి వల్లనే సీఐ కనకారావుకు దెబ్బలు




తగిలాయనేది వాస్తవం. కానీ టీడీపీ నేత పట్టాభి పై తప్పుడు కేసులు పెట్టి అత్యంత క్రూరంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. ప్రశ్నించిన టీడీపీ నేతలపై అధికారులే తప్పుడు స్టేట్ మెంట్ లు ఇస్తూ కేసును పక్కదారి పట్టించారు. పోలీసులు, వైసీపీ గూండాలు చేసిన దాడిపై ప్రత్యేక విచారణ చేపట్టాలి. ఘటనకు కారణమైన గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీని వెంటనే అరెస్టు చేయాలి. పోలీసుల సమక్షంలో వైకాపా రౌడీమూక యదేచ్ఛగా రెచ్చిపోయి పార్టీ కార్యాలయాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పట్టించుకోని పోలీసులు... దాడిని ప్రతిఘటించిన టీడీపీ కార్యకర్తలు, నేతలపై తిరిగి కేసులు పెట్టడం దారుణమన్నారు. గన్నవరం కార్యాలయంపై దాడికి పాల్పడిన వారు నేడు యదేచ్ఛగా బయట తిరుగుతుంటే... బాధితులు మాత్రం బిక్కు బిక్కుమంటూ జైల్లో కాలం గడుపుతున్నారు. వైసీపీ రౌడీలు రెచ్చిపోయి మా పార్టీ కార్యాలయంపై దాడి చేస్తుంటే అడ్డుకోవాల్సిన పోలీసు అధికారులే రౌడీలను బతిమలాడుకోవడం సిగ్గుచేటు కాదా? పోలీసు, దొంగ ఒకటైపోయి ప్రతి పక్షాలపై దాడి చేస్తుంటే జగన్ ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న స్టేట్ స్పాన్సర్స్ టెర్రరిజాన్ని రాష్ట్ర ప్రజలకు తెలియజేసేలా కార్యక్రమాలు చేపడుతాం. వైసీపీ ప్రభుత్వ అసమర్ధతను ప్రజలకు తెలియజెబుతాం. పట్టాభిపై పెట్టిన 307 కేసును వెంటనే ఎత్తివేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రామయ్య హెచ్చరించారు. కొడాలి నాని ఓ గ్రామ సింహం(పిచ్చికుక్క) లాంటివాడు, అలాంటివాడికి మా పార్టీ కానీ, మేం కానీ సమాధానం చెప్పాల్సిన పనిలేదు. వైసీపీలోని పశువులకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు.

# విద్యుత్ ఛార్జీల భారంతో జనం బెంబేలు

## మోపిన భారం చాలక నెలనెలా విద్యుత్ ఛార్జీలు పెంచి రోడ్డున పడేస్తారా? - పయ్యావుల కేశవ్, పీ.ఏ.సీ ఛైర్మన్

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి శుక్రవారం నాడు విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించి కోతలు లేని నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా నాశనం చేసిన వ్యక్తి నేడు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతుంటే విస్మయం కలిగిస్తోందని పయ్యావుల కేశవ్ ఓ ప్రకటనలో తెలిపారు. జగన్ రెడ్డి నాలుగేళ్లలో విద్యుత్ వినియోగదారులపై రూ.50 వేల కోట్లు భారాలు మోపారు. 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.16,611 కోట్లు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన రూ.31,261 కోట్లు అప్పులు, హిందుజాకు చెల్లించేందుకు తెచ్చిన రూ.1,234 కోట్లు మొత్తం కలిపి రూ.49,106 కోట్ల భారాలు వినియోగదారులపై రుద్దారు.2014 లో 22.5 మి.యూనిట్ల విద్యుత్ లోటుతో చంద్రబాబు పాలన ప్రారంభమయ్యింది. 2014 లో 9,529 మెగావాట్ల సామర్థ్యాన్ని 2018 నాటికి 19,080 మెగావాట్లకు పెంచాం. చంద్రబాబు ప్రభుత్వం 10 వేల




మెగావాట్ల అదనపు విద్యుత్ సామర్థ్యం పెంచింది. విద్యుత్ ఇతర రాష్ట్రాలకు అమ్మింది. జగన్ రెడ్డికి మిగులు విద్యుత్ అప్పగించాం. నాడు కరెంటు కోతలు లేవు. ధరలు పెంచలేదు. కానీ, జగన్ రెడ్డి మొత్తం నాశనం చేశాడు. ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచింది లేదు. కరెంట్ కోతలు బాగా పెరిగాయి, పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించారు. వినియోగదారులకు సేవలు నామమాత్రంగా ఇచ్చి ఛార్జీలు భారీగా పెంచారు. ఇప్పుడు ప్రతీ నెలా ఛార్జీలు పెంచుతామని ఏపీఈఆర్.సి చెబుతోంది. ఇది జగన్ రెడ్డి ప్రభుత్వ అసమర్ధత కాదా? బహిరంగ మార్కెట్ లో అధిక ధరలకు ఎందుకు కొనుగోలు చేస్తున్నారు? 2019-22 మధ్య బహిరంగ మార్కెట్ లో రూ. 12,200 కోట్లుకు విద్యుత్ కొనుగోలు చేశారు. సరాసరి మార్కెట్ యూనిట్ కొనుగోలు రేటు రూ.8.77. డిస్కంల యావరేజ్ కొనుగోలు రేటు రూ.4.75. అదనంగా యూనిట్ కు రూ.4.02 చెల్లించి రూ. 6,000 కోట్లు రాష్ట్రానికి నష్టం చేకూర్చారు. ఇది అసమర్థతనా? లేక కమిషన్ల కోసమా? 2023-24 కు గాను 12,469 మి.యూ మిగులు ఉన్నట్లు డిస్కంలు వెల్లడించాయి. అయినా ఎందుకు బహిరంగ మార్కెట్ లో కొనాలంటూ డిస్కంలపై ఒత్తిడి చేస్తున్నారు.? తక్కువ రేటుకు వచ్చే సెంట్రల్ జెనరేటింగ్ స్టేషన్స్ (సి.జి.ఎస్) నుంచి ఎందుకు విద్యుత్ తీసుకోవడం లేదు? అంటూ ఆయన ప్రశ్నించారు.

## అరాచక పాలన నుంచి విముక్తి కల్పించాలి



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వై నాగేశ్వరరావు యాదవ్, ఏవిఆర్ ప్రసాద్ వైసిపి పాలనపై ధ్వజమెత్తారు. నంద్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ అరాచక పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించేందుకు నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్ర కు రాష్ట్రంలో ఉన్న ప్రజల నుంచి ఆదరణ పెరిగింది. లోకేశ్ ఏ గ్రామానికెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.ఓటమి భయంతో పోలీసుల్ని అడ్డుపెట్టుకుని పాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని అన్నారు. మరో వైపు వైసీపీ మంత్రులు,ఎమ్మెల్యేలు పాలన గాలికొదిలి పాదయాత్ర పై విష ప్రచారం చేస్తూ లోకేశ్ పై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు.చంద్రబాబు నాయుడు రూ.6లక్షల కోట్లు అవినీతి చేశాడంటూ ప్రతిపక్షంలో ఉన్నపుడు వైసీపీ నేతలు పుస్తకం వేశారు అని పేర్కొన్నారు.మీరు అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లైంది.ఏం చేశారు? రాష్ట్రంలో ఉన్న ప్రజలు సైకో పోవాలి అని చెప్పి రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

## కొడాలి నానిపై విచారణ జరిపే దమ్ము జగన్‌కు వుందా ? : పిల్లి మాణిక్యరావు



దేశంలోనే అత్యంత సీనియర్ నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుని పోలీసులే కాల్చేస్తారు అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని ప్రకటించటం పై విచారణ జరపాలని పిల్లి మాణిక్యరావు ఓ ప్రకటనలో తెలిపారు. జగన్ ఉద్దేశ్యాలకు గొంతుకగా వున్న కొడాలి నానీ నోటివెంట వచ్చిన మాటలను ఆషామాషీగా తీసుకోకూడదు. చంద్రబాబు నాయుడు మీద కుట్ర జరుగుతుంది అనటానికి కొడాలి నానీ మాటలే నిదర్శనం. సోషల్ మీడియా పోస్టింగ్‌లపై అతిగా స్పందించి, చిన్న చిన్న కార్యకర్తలపై విచారణ పేరుతో ప్రతాపం చూపే సీ.ఐ.డి, పోలీసులు, ఒక ప్రధాన ప్రతిపక్ష నాయకుడిపై కొడాలి నాని చేసిన హత్యప్రేరేపిత వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకొని సూమోటోగా కేసు నమోదు చేయాలి. అలా చేయడం ద్వారా పోలీసులు నెత్తిన పెట్టుకున్న మూడు సింహాలు టోపీ విలువను కాపాడిన వారవుతారు. కొంతమంది పోలీసులు అధికార పార్టీ తొత్తులుగా, బానిసలుగా మారి చేస్తున్న అరాచకాల వల్ల మొత్తం పోలీసు వ్యవస్థ ప్రతిష్ట మసకబారింది. కొడాలి నాని వ్యాఖ్యలపై సూమోటో గా కేసు నమోదు చేయటం ద్వారా పోలీసు గౌరవాన్ని పెంపొందించుకునే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

టూర్లకు వెళ్లేవారు స్మార్ట్‌గా ప్లాన్ చేస్తే ప్రయాణం హాయిగా ఉంటుంది. లగేజ్ ప్యాకింగ్ గందరగోళంగా ఉంటే ప్రయాణం క్లిష్టంగా అవుతుంది. బడ్జెట్ కూడా ప్లాన్ చేసుకుంటే ఇబ్బంది లేకుండా చూసుకోవచ్చు.



# గండికోట ఘనచరిత్ర



ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాంతాలు అనగానే చాలామందికి అరకు, పాపికొండలు, లేపాక్షి.. వంటి ప్రదేశాలే గుర్తొస్తాయి. కానీ గండికోట. పేరు ఎప్పుడైనా విన్నారా? మీరు మనసులో అనుకుంటున్నది నిజమే.. ఈ పేరు మీద ఒక సినిమా కూడా ఉంది. అదే గండికోట రహస్యం. గండికోట పేరు మీద ఒక అందమైన పర్యాటక ప్రదేశం కూడా ఉంది. దీనినే ది ఇండియన్ గ్రాండ్ కాన్యన్ అని కూడా అంటారు. కడప జిల్లా జమ్మలమడుగు తాలూకాలో పెన్నా నది ఒడ్డున గల ఒక చిన్న గ్రామం గండికోట. రాయలసీమ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పర్యాటక ప్రదేశం గండికోట. ఈ ప్రాంతంలో ఉన్న ఎర్రమల కొండలనే గండికోట కొండలని అంటారు. పర్వత పాదంలో ప్రవహించే పెన్నా నదికి, ఎర్రమల పర్వత శ్రేణికి మధ్య పడిన గండి కారణంగా ఈ కోటకు గండికోట అనే పేరు వచ్చిందట. ఇక్కడి లోయ చాలా అందంగా వుంటుంది. దట్టమైన అడవుల మధ్య శత్రువుల దాడిని ఎదుర్కోవడానికి ఈ కోట అనుకూలంగా ఉండేదట. చుట్టూ లోతైన లోయలతో, ఎర్రటి గ్రానైట్ శిలలతో ప్రవహించే పెన్నా నది పచ్చని పరవళ్ళు చూడటానికి ఎంతో సుందరంగా వుంటుంది. చుట్టూ ఎత్తైన గోడలు, ఎర్రటి గ్రానైట్ శిలలతో ఏర్పడ్డ దుర్భేద్యమైన కొండలు, దట్టమైన అడవులు, లోతైన లోయలు, కోటలు, అందులో అంతఃపురాలు, దేవాలయాలు, మసీదులు, పూల తోటలు.. ఇవన్నీ గండికోట యొక్క వర్ణనలో భాగమే.

గండికోట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు తాలూకాలో పెన్నా నది ఒడ్డున గల ఒక చిన్న గ్రామం. ఇక్కడి ఎర్రమల పర్వత శ్రేణినే గండి కొండలు అని కూడా అంటారు. దక్షిణ భారతదేశంలోనే ఎంతో ప్రఖ్యాతిగాంచినది గండికోట. గండికోటను పశ్చిమ కళ్యాణీ చాళుక్య రాజు నిర్మించాడని చెప్పబడుతున్నది. కానీ తగిన ఆధారం లేదు. గండికోట ఒకప్పుడు విజయనగర సామ్రాజ్య కాలంలో ఉదయగిరిలోని ఒక సీమకు రాజధానిగా ఉండేది. 17వ శతాబ్దంలో విజయనగర సామ్రాజ్యము విచ్ఛిన్నమైనప్పుడు అబ్దుల్లా కుతుబ్ షా సేనాని మీర్ జుమ్లా కుమారుడు తిమ్మానాయుడికి, మంత్రి పొదిలి లింగన్న ద్వారా విషప్రయోగము చేయించి ఈ కోటను స్వాధీనపరచుకొన్నాడు. గండికోట జమ్మలమడుగు నుంచి పశ్చిమ దిశలో దాదాపు ఆరు మైళ్ళ దూరంలో ఒక పర్వత శ్రేణిపై వుంది. పెన్నా నదీ ప్రవాహం కొండల మధ్య లోతైన గండిని ఏర్పరచడం వల్ల దీనికి గండికోట అని పేరు వచ్చిందని చెబుతారు.

**గండికోట ఎలా చేరుకోవాలి**

రైలు మార్గం : గండికోటకు 15 కిలోమీటర్ల దూరంలో జమ్మల మడుగు రైల్వే స్టేషన్ కలదు.

రోడ్డు మార్గం : హైదరాబాద్ నుండి సొంత వాహనం మీద వచ్చేవారు ఎన్ హెచ్ 7 మీదుగా కర్నూల్ చేరుకొని, అక్కడి నుండి బనగానపల్లి, కోవెలకుంట్ల, జమ్మలమడుగు, గండికోట చేరుకోవచ్చు.

కళలు



## భారీ వేతనాలు వదులుకుని నృత్యసాధన

భారీ వేతనాలు భామా కలాపంలో సత్యభామ పాత్రకు జత ముందు దిద్దుకోతున్నారు. సిలికాన్ వ్యాలీ అంటే కూచిపూడి అగ్రహారమే గొప్పగా అనిపిస్తున్నది. ఐటీ దిగ్గజాలు నారాయణమూర్తి, ప్రేమ్‌జీ, సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్‌ల విజయ గాథలతో పోటీపడ్డ వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి మొదలైన గురుపరంపర నృత్య ప్రయోగాలే అభ్యసిస్తున్నారు. ఇంకేముంది. సాఫ్ట్‌వేర్ కొలువులు వదులుకున్నారు. రాజీనామాలు సిద్ధం చేసుకున్నారు. అద్దాల ఆఫీసులో లాగిన్ అయిపోయి నృత్యాలయంలో లాగిన్ అయ్యారు. ఇక్కడ ఒత్తిడిలేదు. అనుక్షణం ఆనంద నర్తనమే. ఎవరో తరుముతున్నట్టు కీబోర్డుపై పరుగులు పెట్టిన వేళ్లు నాట్య ముద్రలతో మురిపిస్తున్నాయి. కంప్యూటర్ స్క్రీన్ కారణంగా అలసిపోయిన కళ్లు సుఖకాలంగా విచ్చారి నవరసాలు పలికిస్తున్నాయి. గంటల తరబడి కుర్చీలకు పరిమితమై బరువెక్కిపోయిన శరీరాలు నృత్య సాధనతో తేలికై ఆకృతిని పొందుతున్నాయి.



## ఆకట్టుకుంటున్న హస్తకళా ప్రదర్శన

మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పవి. వందల ఏళ్లుగా అవి వారసత్వంగా కొనసాగుతున్నాయి. భారతదేశానికే ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టే హస్తకళలు, చేనేత వస్త్రాలు చాలా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ పరిధిలోని నున్న గ్రామంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శన కార్యక్రమం ఆకట్టుకుంటుంది. చేనేత కళాకారులకు ఉపాధి కల్పించేందుకే ఆల్ ఇండియా హస్తకళా ఎక్స్‌పో ఏర్పాటు చేసి ప్రతి ఇంటికీ చేనేత హస్తకళలు చేరేలా కృషి చేస్తుంది. ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 40 మంది చేనేత కళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచారు. ఇందులో పెయింటింగ్స్, బ్లాక్ పెయింట్, బ్రాస్ ఐటమ్స్, కొండపల్లి బొమ్మలు, ఏటి కొప్పాక బొమ్మలు, కలంకారీ పెయింటింగ్స్, అద్దకములు, తోలు బొమ్మలు, లేస్ అల్లికలు, బంజారా ఎంబ్రాయిడరీలు, మంచి ముత్యాలు లాంటి సాంప్రదాయక హస్త కళలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి మాధ్యమంలో హస్తకళ ఉత్పత్తులు ప్రదర్శించి విక్రయిస్తున్నారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

'ఆర్ఆర్ఆర్' చిత్రంలో అత్యుత్తమ విన్యాసాలను గుర్తించిన హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు. 320 రోజులు కష్టపడి ఈ సినిమా తీశాం. ఈ గుర్తింపు నాకు, మా చిత్ర బృందానికి మాత్రమే కాదు.. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు కూడా - రాజమౌళి





**22** త్రివిక్రమ్ డైరెక్షన్‌లో మహేష్‌బాబు నటిస్తున్న చిత్రం ఫస్ట్‌లుక్‌ను జన్వరి 22న విడుదల చేస్తారని సమాచారం.



## 'అయోధ్యలో అర్జునుడు'లో పూజా, శ్రీలీల

మహేష్, త్రివిక్రమ్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ చిత్రం సినిమా రంగంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. హారిక హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూజాహెగ్డే, శ్రీలీల కథానాయికలు. తాజా సమాచారం ప్రకారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మార్చి 22న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తారని, అదే రోజు టైటిల్‌ను ప్రకటిస్తారని సమాచారం. తనదైన శైలి వినోదం, భావోద్వేగాలతో చక్కటి కుటుంబ కథతో త్రివిక్రమ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు 'అయోధ్యలో అర్జునుడు' అనే టైటిల్‌ను ఖరారు చేయనున్నారని గతంలో వార్తలొచ్చాయి.



## ఆర్ఆర్ఆర్ సినిమాకు మరో 4 అంతర్జాతీయ అవార్డులు

ఆర్ఆర్ఆర్ సినిమా అవార్డుల పంట పండిస్తున్నది. ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులు గెలుచుకున్న ఈ సినిమాను మరో 4 అవార్డులు వరించాయి. కాలిఫోర్నియాలో జరుగుతున్న హాలీవుడ్ క్రిటిక్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా నాలుగు కేటగిరీల్లో ఆర్ఆర్ఆర్ సినిమా అవార్డులు గెలుచుకుంది. ఒకేసారి 4 అవార్డులు అందుకున్న తొలి భారతీయ సినిమాగా రికార్డు సృష్టించింది. బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిలిం, బెస్ట్ యాక్షన్ ఫిలిం, బెస్ట్ ఒరిజినల్ సాంగ్, బెస్ట్ స్టంట్స్ కేటగిరీల్లో ఆర్ఆర్ఆర్ సినిమాకు హెచ్‌సీఏ అవార్డులు వరించాయి. రాజమౌళి, కీరవాణి, రామ్‌చరణ్ ఈ అవార్డులను అందుకున్నారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 3వ టెస్ట్ మ్యాచ్ మార్చి ఒకటో తేదీ నుంచి జరగనుంది.



## కోచ్ పార్క్‌కు సింధు గుడ్‌బై.. కొత్త కోచ్ వేటలో స్టార్ షట్లర్..!

భారత స్టార్ షట్లర్ పీవీ సింధు తన వ్యక్తిగత కోచ్, దక్షిణ కొరియాకు చెందిన పార్క్ టే సాంగ్ సేవలకు గుడ్‌బై చెప్పింది. ప్రస్తుతం ఆమె కొత్త కోచ్‌ను వెతుక్కునే పనిలో పడింది. ఈ విషయాన్ని పార్క్ స్వయంగా సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. కోచ్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. 'కోచ్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నా, పారిస్ ఒలింపిక్స్ వరకు సింధుతో ఉండలేక పోతున్నందుకు క్షమించండి.' అని పార్క్ పేర్కొన్నారు.

### నేటి మ్యాచ్‌లు

ఆస్ట్రేలియా ఉమెన్ x సౌతాఫ్రికా ఉమెన్
(రా.6.30 నుంచి)

## ఫైనల్‌కు చేరిన దక్షిణాఫ్రికా.. రేపు ఆసీస్‌తో అమీతుమీ



సొంతగడ్డపై జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం రెండో సెమీస్‌లో దక్షిణాఫ్రికా 6 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. సఫారీ జట్టు ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్‌కు అర్హత సాధించడం ఇదే తొలిసారి కావడం విశేషం. మొదట దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. వాల్వర్ట్ (53), బ్రిట్స్ (68) హాఫ్‌సెంచరీలు నమోదు చేశారు. అనంతరం ఛేదనలో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 158 రన్స్‌కే పరిమితమైంది. సఫారీ బౌలర్లలో అయబోంగా 4, ఇస్మాయిల్ 3 వికెట్లు పడగొట్టారు. ఆదివారం జరుగనున్న వరల్డ్‌కప్ ఫైనల్లో ఆస్ట్రేలియాతో దక్షిణాఫ్రికా అమీతుమీ తేల్చుకోనుంది. ఆఖర్లో అదుర్స్..: 3 ఓవర్లలో 28 పరుగులతో సమీకరణం ఇంగ్లండ్‌కే అనుకూలంగా ఉండటమైంది. కానీ 18వ ఓవర్లో అయబోంగా మాయ చేసింది. 3 పరుగులే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టింది. వైవిధ్యమైన బంతులతో ప్రత్యర్థి పరుగుల్ని ఇంగ్లండ్ నుంచి మ్యాచ్ లాగేసుకుంది. 19వ ఓవర్లో హెదర్ (31) ఓ సిక్సర్ కొట్టి ఆశలు రేకెత్తించినా.. చివరి ఓవర్లో గొప్పగా బౌలింగ్ చేసిన ఇస్మాయిల్ ఆమెను బౌల్డ్ చేయడంతో పాటు ఆరు పరుగులే ఇచ్చి జట్టును గెలిపించింది.

చైతన్యరథం

# పూర్వ వైభవం దిశగా.....



నేటి నుంచి ఇంటింటికీ తెలుగుదేశం
లాంఛనంగా ప్రారంభించనున్న చంద్రబాబు
పార్టీ శ్రేణులకు కిట్‌ల అందజేత
పార్లమెంట్ నియోజకవర్గాలకు పరిశీలకుల నియామకం



తెలంగాణలో తెలుగుదేశం పార్టీ దూకుడు పెంచింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి వైభవాన్ని తీసుకువచ్చే దిశగా కార్యాచరణ రూపొందించారు. ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ పేరుతో టీటీడీపీ రూపొందించిన కార్యాచరణను తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదివారం లాంఛనంగా ప్రారంభిస్తారు. తెలుగుదేశం పార్టీ స్థాపన నాటి లక్ష్యాలు, పేద, బడుగు, బలహీన, వర్గాలు, ప్రత్యేకించి బీసీలు, మహిళల సంక్షేమం కోసం నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు లు చేసిన, చేస్తున్న కృషిని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గడపకూ చేర వేయాలని టీటీడీపీ లక్ష్యంగా నిర్దేశించుకున్నది.

టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆ దిశగా ఇప్పటికే ఒక స్పష్టమైన ప్రణాళిక రూపొందించారు. తెలుగు దేశం పార్టీ ప్రస్థానం, సాధించిన విజయాలు, వివిధ వర్గాల సంక్షేమం కోసం జరిపిన కృషిని వివరిస్తూ రూపొందించిన ప్రచార సామాగ్రిని ఒక కిట్ రూపంలో ప్రతి ఇంటిలోనూ అందజేస్తారు. ఎన్టీఆర్ భవన్ లో ఆదివారం జరిగే కార్యక్రమంలో చంద్రబాబు చేతుల మీదుగా ఆ కిట్ లను పార్టీ శ్రేణులకు పంపిణీ చేయనున్నారు. తెలంగాణ కు చెందిన ముఖ్య నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

తెలంగాణలో ప్రస్తుతం ఉన్న తెలుగుదేశం పార్టీ కమిటీలు అన్నింటినీ రద్దుచేసి, నూతన కమిటీలు నియమించనున్నట్లు టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఇప్పటికే ప్రకటించారు.

ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ముగిసిన తర్వాత నాయకుల పనితీరు ప్రాతిపదికగా అన్ని స్థాయిలలో పార్టీ కమిటీల పునర్నియామకం జరుపనున్నట్లు కాసాని వెల్లడించారు.

టీటీడీపీ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నది. గత నెలరోజుల నుంచి ఈ కార్యక్రమానికి సంబంధించి ముందస్తు సన్నాహాలు జరుపుతున్నారు. క్షేత్ర స్థాయి నుంచి పార్టీ శ్రేణులను ఇంటింటికీ తెలుగుదేశం పార్టీలో పాల్గొనే విధంగా సమాయత్తం చేశారు.

**పరిశీలకుల నియామకం**

ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ వారి వివరాలు ప్రకటించారు.

ఆదిలాబాదు కు గుల్లపల్లి ఆనంద్, భోనగిరి కి కుందారపు కృష్ణమాచారి, చేవెళ్లకు గూడెం మల్లేష్ యాదవ్, హైదరాబాదు కు అలీ మస్కతి, జహీరాబాదుకు సైదీ గోపాలరెడ్డి, కరీంనగర్ కు అంబటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మంకు కూరపాటి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ కు కొండపల్లి రామచందర్ రావు, మహబూబ్ నగర్ కు మెత్కూరి శ్రీనివాస్, మల్కాజిగిరి కి కందికంటి అశోక్ కుమార్ గౌడ్, మెదక్ కు ఇల్లందుల రమేష్, నాగర్ కర్నూలు కు ఆ రాములు, నల్గొండకు నెల్లూరి దుర్గా ప్రసాద్, నిజామాబాద్‌కు యూసా గౌడ్, పెద్దపల్లి కి సంజయ్, సికింద్రాబాదు కు సాయిబాబా లను

## టిడిపిలోకి రండి!

**- రేవంత్‌కు కాసాని ఆహ్వానం**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ లోకి రావాలని టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ విజ్ఞప్తి చేశారు. టీడీపీ తల్లి పార్టీ అని, తల్లిపై ప్రేమ ఉన్నదని అంటున్న రేవంత్ రెడ్డి కి ఆహ్వానం పలుకుతున్నట్లు కాసాని తెలిపారు. రానున్న ఎన్నికలలో తెలంగాణ లో బీసీలకు అత్యధిక సంఖ్యలో సీట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. పొత్తుల అంశంపై మాట్లాడేందుకు ఇది సరైన సమయం కాదని, దానిపై పార్టీ అధినేత నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.



**క్షమాపణ చెప్పాలి**

జగన్ గారూ.. మర్యాదగా చెప్తున్నాం.. చంద్రబాబు గారికి క్షమాపణలు చెప్పండి.. వివేకానంద రెడ్డి గారి హత్యని సొంత వాళ్ళే చేసారని తెలిసిన కూడా చంద్రబాబు గారే చేసారని అబద్ధాలు చెప్పి, నారాసుర రక్తచరిత్ర అని సాక్షిలో ప్రచారం చేయించి, ఆంధ్ర ప్రజలని మోసం చేసి ఓట్లు వేయించుకుని నెగ్గిన జగన్ గారూ.. మర్యాదగా చంద్రబాబు గారికి క్షమాపణలు చెప్పండి. ఆంధ్ర ప్రజలకి క్షమాపణలు చెప్పండి. లేదంటే మేము ఏమి చేస్తామో చెప్పము.. చేసి చూపిస్తాం.

**చంద్రబాబును కలిసిన మహసేన టీమ్**







